ప్రజాశక్తి

ఆదివారం 30 నవంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ధాన్యం రైతుల్లో దడ

- గుంటూరు జిల్లాపైనా దిత్వా ప్రభావం
- పంటలను కాపాడుకునేందుకు తంటాలు
- పెరిగిన చలిగాలుల తీవ్రత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దిత్వా తుపాను గుంటూరు జిల్లాపై తీవ్ర ప్రభావం చూపనుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతుల్లో ఆందోళన పెరిగింది. ప్రధానంగా ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వచ్చిన హెచ్చరికలతో రైతుల్లో అలజడి మొదలైంది. ఇప్పటికే తుపాను ప్రభావంతో గాలులు పెరిగాయి. శీతలకాలం కావడంతో చలి గాలులు ఉధృతంగా వీస్తున్నాయి. ఆది, సోమవారాల్లో జిల్లాలో వర్షం కురుస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ వర్ష సూచనలు వస్తుండటంతో ఇప్పటికే వరి కోత కోసిన రైతులు తమ పంటను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. కోత కోసిన ధాన్యాన్ని కాపాడుకోడానికి టార్పాలిన్ పట్టాలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు.

తాడేపల్లి ప్రాంతంలో యంత్రాల ద్వారా వరికోతలు

కృష్ణాపశ్చిమ డెల్టా పరిధిలో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 1,62,883 ఎకరాల్లో వరి సాగు చేశారు. తెనాలి, కొల్లిపర, పొన్నూరు, దుగ్గిరాల మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. చేబ్రోలు, కాకుమాను, వట్టిచెరుకూరు, తాడేపల్లి, మంగళగిరి, తాడికొండ మండలాల్లో కోతలు నాలుగు రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. జిల్లాలో 3.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. యంత్రాల ద్వారా నూర్పిడి చేస్తున్న అన్నదాతలు ధాన్యంలో తేమ శాతం తగ్గించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రధానంగా 17 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరిస్తున్నారు. వరికోతలను యంత్రాల ద్వారా చేసి వెంటనే నూర్పిడి చేయడం వల్ల తేమ శాతం అధికంగా ఉంటోంది. దీంతో ధాన్యం ఆరబెట్టుకునేందుకు రైతులు ఇబ్బంది పడుతున్నారు. ధాన్యం ఆరబెట్టుకునేందుకు తగిన వసతులు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తగిన స్థలాలు లేక ప్రధానంగా రోడ్డుపై పోయాల్సి వస్తుందని పలువురు రైతులు తెలిపారు. తుపాను ప్రభావంతో వర్షాలు కురిసి ధాన్యం తడిస్తే రంగు మారి మొలకలు వచ్చి పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంది.

జిల్లాలో వరి సాగు చేసిన రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు టార్పాలిన్ పట్టాలు కావాలని అధికారులను కోరుతున్నారు.టార్పాలిన్ పట్టాలు కప్పితే ధాన్యం తడసి పాడవకుండా చూసుకోవచ్చునని రైతులు భావిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో రైతులకు అవసరమైన టార్పాలిన్ పట్టాలు అందుబాటులో లేవు. జిల్లాలో తక్షణం 2 వేల టార్పాలిన్ పట్టాలు

▶ 2లో

వరి రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

దిత్వా తుపాను నేపథ్యంలో గుంటూరు జిల్లాకు కూడా భారీ వర్ష సూచన ఉన్నందున ఇప్పటికే వరి కోత కోసిన రైతులు తమ పంటను జాగ్రత్త చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఎం.పద్మావతి శనివారం ఒక ప్రకటనలో సూచించారు. కోత కోసిన వరిని ఎత్తైన ప్రదేశంలో తగిన జాగ్రత్తలతో నిల్వ చేసుకోవాలని, లేదా వెంటనే కొనుగోలు కేంద్రానికి తరలించి అమ్ముకోవాలని సూచించారు. పంట ఆరబెట్టిన వారు తడవకుండా టార్పాలిన్ పట్టాలు కప్పుకోవాలని, వరి కోతలను నాలుగైదు రోజులు వాయిదా వేసుకోవాలని, పొలాల్లో దారులు చేసి, నీరు త్వరగా బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ పంట కాలంలో 1,62,883 ఎకరాల్లో వరి పండించారని, తెనాలి, కొల్లిపర, పొన్నూరు, దుగ్గిరాల మండలాల్లో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని తెలిపారు. చేబ్రోలు, కాకుమాను, వట్టిచెరుకూరు, తాడేపల్లి, మంగళగిరి, తాడికొండ మండలాల్లో కోతలు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ 15,360 ఎకరాల్లో కోతలు పూర్తి కాగా, సరాసరి 35740 మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడి వచ్చినట్లు అంచనా వేస్తున్నామని, అన్ని మండలాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రభుత్వం గ్రేడ్-ఎ రకం క్వింటాల్‌కు రూ.2389 మద్దతు ధర ప్రకటించగా ఇప్పటిదాకా కొనుగోలు కేంద్రాల ద్వారా 1447 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వివరించారు.

పల్నాడు బాలోత్సవంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, పక్కన సినీనటుడు నరేష్ తదితరులు

మంగళగిరి-తాడేపల్లి బాలోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా లఘునాటిక ప్రదర్శనలో విద్యార్థులు

వార్తలు 4, 5 పేజీల్లో

బాలోత్సవాల్లో చిన్నారుల అద్భుత ప్రదర్శనలు

క్రీడా పోటీల్లో పాల్గొంటున్న దివ్యాంగులు

వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో గుంటూరు జిల్లా డిఆర్ఒ

ప్రజాశక్తి-గుంటూరు

వికలాంగులు విభిన్న ప్రతిభావంతులని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల శాఖ గుంటూరు ఎన్.టి.ఆర్ స్టేడియంలో వికలాంగులకు శనివారం క్రీడా పోటీలను నిర్వహించింది. ఈ పోటీలను ప్రారంభించిన డిఆర్ఒ మాట్లాడుతూ వికలాంగులు విభిన్న అంశాల్లో ప్రతిభ కలిగి ఉంటారని అన్నారు. ఎందరో వికలాంగులు ప్రపంచంలోనే అత్యంత ప్రతిభావంతులుగా, మోటివేటర్లుగా ఉన్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణిస్తున్నారని చెప్పారు. వికలాంగుల్లో ప్రతిభకు కొదవలేదని, వారిలోని సృజనాత్మకతను మరింతగా వెలికితీసి పదును పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. వికలాంగుల్లో సృజనాత్మకతతో పాటు ఒక అంశం పట్ల స్పష్టమైన శ్రద్ధ ఉంటుందని అన్నారు. జిల్లాలో ఉన్న వికలాంగ క్రీడాకారులు మరింతగా క్రీడల్లో అభివృద్ధి చెంది జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను వికలాంగులకు అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాల్లోను, క్రీడారంగంలోను రాణించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి, వికలాంగుల శాఖ ఇన్‌ఛార్జి సహాయ సంచాలకుల డి.దుర్గాభాయి మాట్లాడుతూ 3వ తేదీన వికలాంగుల దినోత్సవం సందర్భంగా క్రీడా పోటీలను వివిధ అంశాల్లో నిర్వహి స్తామని, క్రీడా పోటీల్లోనూ, వికలాంగుల దినోత్సవ ంలోనూ పాల్గొనే వికలాంగ ఉద్యోగులకు ఆన్‌డ్యూటీగా పరిగణిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ టి.విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ నజీమా, విభిన్న ప్రతిభావంతుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పెంచలయ్యను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మాదక ద్రవ్యాలకు, గంజాయికి వ్యతిరేకంగా కళారూపాలను రూపొందిస్తూ ప్రజల్ని చైతన్య పరుస్తున్న ప్రజానాట్య మండలి నెల్లూరు జిల్లా కళాకారుడు పెంచలయ్యను హత్య చేయటం అతి దారుణమైన చర్యని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. హత్యకు నిరసనగా కుంచనపల్లి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద శనివారం చేపట్టిన నిరసనలో నేతాజీ మాట్లాడుతూ పెంచలయ్యను హత్య చేసినవారిని వెంటనే శిక్షించాలన్నారు. ప్రజలను చైతన్య పరచడమే కళాకారులు చేసిన నేరమా అని ప్రశ్నించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఈ

▶ 2లో

పెంచలయ్య హత్యను ఖండిస్తూ కుంచనపల్లిలో జరిగిన నిరసనలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

నడింపాలెంలో సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు: మండలంలోని నడింపాలెంలో అభివృద్ధి పనులకు టిడిపి మండల కన్వీనర్ గింజుపల్లి శివరాంప్రసాద్, ఇతర నాయకులు శనివారం శంకుస్థాపన చేశారు. శివరాంప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలేపు కుమారి, ఎంపిటిసి మాణిక్యారావు, టిడిపి గ్రామ అధ్యక్షులు టి.అంజయ్య, వి.సుబ్బారావు, మురహరి, ఎం.రవి, వి.హరీష్, పి.లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

176 మంది కుష్టు అనుమానితులు

ప్రజాశక్తి - రెంటచింతల: మండలం పరిధిలోని 11 గ్రామాల్లో కుష్టువ్యాధిపై చేస్తున్న సర్వే 72 శాతం పూర్తైనట్లు పీహెచ్‌సి డాక్టర్లు కృష్ణారెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలో 17218 గృహాలుండగా 11756 గృహాలను సందర్శించి 176 మందిని అనుమానితులుగా గుర్తించినట్లు చెప్పారు. వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలు చేస్తున్నామన్నారు.

సమర్థవంతమైన నాయకత్వ ఎంపిక కోసం...

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకుని పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి నియామకం చేస్తామని ఆ పార్టీ రాజస్థాన్ ఎమ్మెల్యే శిఖా మీల్‌బరాలా అన్నారు. ఎఐసిసి ప్రతినిధిగా పల్నాడు జిల్లాలో పర్యటిస్తున్న ఆమె శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ అధ్యక్షతన సమావేశంలో మాట్లాడారు. జాతీయ రాజకీయాలు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవసరాన్ని వివరించారు. అనంతరం పిసిసి ప్రధాన కార్యదర్శులు కుర్షీదా బేగం, తోట శివనాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్‌ను రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా బలోపేతం చేయాలని, అందుకు సమర్థులైన నాయకుల ఎంపిక కోసం జిల్లా అంతటా పర్యటిస్తున్నామని చెప్పారు. అన్నిచోట్లా కాంగ్రెస్ శ్రేణులున్నారని, వారిని సమీకరించుకోగలిగే నాయకత్వం అవసరమని చెప్పారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రిలో వైద్యం భేష్

రక్త పరీక్షలు చేయించుకున్న ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు బాగున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు అన్నారు. ఆస్పత్రిలో శనివారం ఆయన రక్త పరీక్షలు చేయించుకున్న సందర్భంగా మాట్లాడుతూ ఆస్పత్రిలో 180 రకాల రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, అనుభవం కలిగిన ల్యాబ్ టెక్నీషియన్స్ ఉన్నారని చెప్పారు. అనుభవం గల వైద్యులు ఉన్నారని, పేద, మధ్య తరగతి ప్రజలు ఇక్కడ వైద్యసేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.

జల్‌జీవన్ నిధులను మళ్లీ తెచ్చాం : కేంద్ర మంత్రి చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జలజీవన్ మిషన్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేస్తున్నట్టు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం వట్టిచెరుకూరు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే బి.రామాంజనేయులుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ మండల పరిధిలో గ్రామ పెద్దలు నాయకులు తీర్చిదిద్దుకున్న చెరువును చూసి చాలా ఆనందం వేసిందన్నారు. అందులో ఉన్న చెరువు మట్టిని తొలగించి ఊరి బాగు కోసం ఉపయోగించుకోవడం ఇతర గ్రామాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. 2019-24 మధ్య కాలంలో రూ. 14 వేల కోట్లను జలజీవన్ మిషన్ ద్వారా మంజూరు చేయగా గత ప్రభుత్వం నిధులు ఖర్చుపెట్టని కారణంగా నిధులు వెనక్కి వెళ్లిపోయాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ఆ పథకాన్ని తిరిగి రాష్ట్రానికి ఉపయోగపడేలా అమల్లోకి తెచ్చామని చెప్పారు. కేంద్ర

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి, ఎమ్మెల్యే

ప్రభుత్వంలో ఇచ్చే పథకాలకుగాను 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలని, అయితే ఆ విధంగా రాష్ట్రానికి ఆదాయం అంతగా లేదని న్నారు. గుంటూరు ఛానల్ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్యే బి.రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజల కోరిన విధంగా ప్రముఖ ప్రాంతాలలో కావాల్సిన సి.సి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, షెడ్డులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

తుపాను బాధిత రైతులను మోసం చేసిన ప్రభుత్వం : సిపిఎం

ప్రజాశక్తి - క్రోసూరు

మొంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకోకుండా ప్రభుత్వం మోసం చేసిందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు విమర్శించారు. స్థానిక ఆమంచి భవన్‌లో ఏపూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ తుపాను వల్ల పల్నాడు జిల్లాలో రైతులు పత్తి, మిర్చి పంటలను తీవ్రంగా నష్టపోయారని, అయితే వారికి పరిహారం ఇవ్వాల్సిన అవసరం లేదంటూ ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని అన్నారు. పంటలు దెబ్బతిని కూలీలకు పనుల్లేని నేపథ్యంలో సత్వరం ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని కోరారు. మద్దతు ధరకు పత్తిని కొంటామని ప్రభుత్వం చెబుతున్నా ఫలితం లేదన్నారు. ప్రజాదర్బార్ ద్వారా ఎమ్మెల్యేకు వస్తున్న అర్జీలన్నింటినీ రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని, ఎర్రబాలెం

సమావేశంలో మాట్లాడుతున్న జి.రవిబాబు

ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుపై హామీని నిలబెట్టుకోవాలని కోరారు. పొలాలను మ్యూటేషన్ చేయటం ఆపిన దృష్ట్యా భూములు ఆన్‌లైన్ కావడం లేదని, కొత్త ఇళ్ల నిర్మాణ రిజిస్ట్రేషన్‌కు అధికార పార్టీ నాయకుల అనుమతి కావాలని సచివాలయ సిబ్బంది చెప్పడం సరికాదని అన్నారు. ఒంటరి మహిళలు, డప్పు, చర్మకార, వృద్ధాప్య పింఛన్లకు అర్హత పొందిన వారికి సత్వరం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, ఆర్.వెంకటేశ్వర్లు, ఎం.పౌలు, జి.ఎలిశమ్మ పాల్గొన్నారు.

ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవా లంటే నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని ప్రొఫెసర్ డాక్టర్ గోలి గురునాథం అన్నారు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలోని ఎంఎఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) ఆధ్వర్యంలో ఎంట్రప్రెన్యూర్‌షిప్ - ఇన్నోవేషన్ యాజ్ ఏ కెరీర్ అనే అంశంపై వర్క్‌షాప్‌ను నిర్వహించారు. రిసోర్స్ పర్సన్‌గా వరంగల్‌కు చెందిన ఎస్‌ఆర్ విశ్వవిద్యాలయంలోని ఆస్ట్రా స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ - అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గురునాథం గోలి వ్యవహరించారు. వ్యవస్థాపకతకు అవసరమైన నైపుణ్యాలు, వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో ఆవిష్కరణ పాత్ర, భారతదేశంలోని వివిధ రంగాల్లో అవకాశాల గురించి వివరించారు. సృజనాత్మక ఆలోచన, రిస్క్ తీసుకునే సామర్థ్యం, నిరంతర అభ్యాసం అవసరమని చెప్పారు. కళాశాల చైర్మన్ మెదరమెట్ల రామ శేషగిరిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, డైరెక్టర్ డి.శ్రావ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు పోటీల్లో భాగంగా నరసరావుపేటలోని లూథరన్ హైస్కూలులో క్రికెట్ పోటీలను పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ శనివారం ప్రారంభించారు. క్రికెట్ ఆడి అందర్నీ ఉత్సాహపరిచిన డిఇఒ మాట్లాడుతూ ప్రతి మండల విద్యాశాఖాధికారులు, పీడీల సమన్వయంతో జట్టు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పల్నాడు ఉపాధ్యాయ జట్టు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటేలా తయారు కావాలన్నారు. అనంతరం లింగంగుంట్ల పరిధిలోని ఎస్.బి.పురంలోని జెడ్‌పి పాఠశాల మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలను ప్రారంభించారు. లింగంగుంట్ల పిడబ్ల్యూడి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, ఎఫ్ఎల్ఎన్ టెస్టును పరిశీలించారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండల స్థాయిలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలను ఎంఇఒ-2 తాడిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. స్థానిక జెడ్‌పి పాఠశాలలో జరిగిన పోటీల్లో ఉపాధ్యాయులు జట్టుగా ఏర్పడి క్రీడలో పాల్గొన్నారు.

టిడ్కో గృహాలకు చెల్లించిన డబ్బు ఇప్పించండి

ప్రజాశక్తి - మాచర్ల : మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని టిట్కో గృహాల కోసం డబ్బుచెల్లించిన లబ్ధిదారుల సొమ్మును తిరగి ఇప్పించాలని కౌన్సిలర్ సుభాని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మదార్ సాహెబ్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం జరిగింది. అజెండాలోని అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. 29వ వార్డు కౌన్సిలర్ షేక్ సుభాని మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం టిట్కో గృహాలు కోసం తన వార్డు లబ్ధిదారులు రూ.12 వేలు చొప్పున చెల్లించారని, ఆ సమయంలో గృహాలు పూర్తికాలేదని, లబ్ధిదారులకు అప్పగించలేదని చెప్పారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ లబ్దిదారుల్లో కొంతమందిని టిట్కో గృహాల లబ్దిదారుల జాబితా నుండి తొలగించి, జగనన్న కాలనీలో ప్లాట్లను కేటాయించిందన్నారు. అక్కడ వాళ్ల ఇళ్ల నిర్మించుకొనేందుకు ప్రయత్నిస్తున్నారని, టిడ్కో గృహాలు కోసం వారు కట్టిన డిపాజిట్ నగదు మాత్రం అలానే ప్రభుత్వం వద్ద ఉండిపోయిందని, వారి డబ్బులు తిరిగి ఇప్పించాలని తమపై ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. దీనిపై గతంలోనూ పలుమార్లు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. కమిషనర్ వేణుబాబు స్పందిస్తూ ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, మరోసారి వారికి విషయాన్ని వివరించి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తామని చెప్పారు.

ధాన్యం రైతుల్లో దడ

(మొదటి పేజీ తరువాయి)

అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే తుపాను తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడం వల్ల ప్రస్తుతం కోతలను నిలిపివేయాలని అధికారులు చెబుతున్నారు. తుపాను వర్ష సూచనల నేపథ్యంలో వరి కోతలను నాలుగైదు రోజులు వాయిదా వేసుకోవాలని, పంట పొలాల్లో దారులు చేసి, నీరు త్వరగా బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి కోరారు. మరోవైపు వైపు తీయడానికి సిద్ధంగా ఉన్న పత్తి నేలరాలిపోయే అవకాశం ఉంది. పూత, పిందె రాలిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఎదుగుదల దశలో ఉన్న మిర్చి పైర్లు దెబ్బతినే ప్రమాదం ఉంది.

పెంచలయ్యను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితిలో మార్పు కోసం ప్రజలను, యువతను చైతన్య పరచడమే కళాకారుల ధ్యేయమని అన్నారు. పెంచలయ్య హత్య ద్వారా కళాకారులకు భద్రత లేకుండా పోయిందనే విషయం అర్థమవుతోందని ఆందోళన వెలిబుచ్చారు. మద్యం, మాదకద్రవ్యాలు, గంజాయి మత్తులోనే మహిళలపై దాడులు కూడా జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి కె.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి పి.కృష్ణ, నాయకులు ఎ.రంగారావు, కె.సాంబశివ రావు, బి.మోహనరావు, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పెంచలయ్య స్ఫూర్తితో ఉద్యమం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-గుంటూరు : నెల్లూరు నగరంలో డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ నాయకులు పెంచలయ్యను హత్య చేసిన డ్రగ్స్ ముఠాని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. డ్రగ్స్ అంతం-డివైఎఫ్ఐ పంతం అనే నినాదంతో రాష్ట్ర వ్యాపితంగా డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలపై యువతలో అవగహాన కల్పించడానికి సదస్సులు, విద్యార్థులకు, యువకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరులో కూడా డివైఎఫ్ఐగా డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు నిర్వహింస్తుండగా పెంచలయ్య చురుకుగా పాల్గొంటూన్నారని తెలిపారు. గంజాయి వ్యాపారులు వారి వ్యాపారానికి నష్టం వాటిల్లుతుందని ఒక పథకం ప్రకారం పెంచలయ్య తన పిల్లలను స్కూల్ నుండి తీసుకువచ్చే సమయంలో కాపుకాచి అత్యంత కిరాతకంగా నరికి హత్య చేశారని, డ్రగ్స్ ముఠాని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పెంచలయ్య స్ఫూర్తితో ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

ఎంఇఒ కార్యాలయ ఆవరణలో ముళ్ల పొదల తొలగింపు

ప్రజాశక్తి - వెల్దుర్తి : మండలం విద్యాశాఖ అధికారి షేక్ ఖాసిం చొరవతో వెల్దుర్తి ఎంఇఒ కార్యాలయం పరిసర ప్రాంతాలు శనివారం ముళ్లపొదలను తొలగించారు. వీటి కారణంగా కార్యాలయం వద్ద పాముల బెడద తలెత్తడంతో ఈ చర్యలు చేపట్టారు.

స్వచ్ఛ విద్యాలయంగా కె-రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్‌కు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని కె-రిడ్జ్ ఇంటర్ నేషనల్ స్కూల్‌కు ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. పాఠశాల పరిసరాలు అత్యంత శుభ్రంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ విద్యాలయంగా 5 స్టార్ రేటింగ్ పురస్కారం లభించిన సందర్భంగా స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఫలితంగా గుర్తింపు లభించిందని చెప్పారు. స్కూల్ డైరెక్టర్ కె.నాసరయ్య, ప్రిన్సిపాల్ బర్నబాస్ హర్షం వ్యక్తం చేశారు.

గందరగోళం నడుమ ముగిసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై నిలదీసిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి – తెనాలి

వార్డులలో సమస్యలు పేరుకుపోతున్నాయి. శంకు స్థాపనలు చేసిన పనులు ముందుకు సాగటం లేదు. కౌన్సిలర్లుగా ప్రజలకు సమాధానం ఏం చెప్పాలి. నెలకు ఒకసారి జరిగే సమావేశానికి కూడా అధికారులు గైర్హాజరైతే సమా వేశానికి అర్థం ఏముంది. అంటూ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు నిలదీశారు. మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం జరిగింది. 17 అంశాలతో కూడిన అజెండాను చదవటం ప్రారంభించిన వెంటనే కౌన్సిలర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. వైసిపి కౌన్సిలర్ తాడిపోయిన రామయ్య మాట్లాడుతూ గత సమావేశంలో వీధి కుక్కల ఇబ్బంది తొలగించాలని, వాటి కట్టడికి చర్యలు తీసుకోవా లని అధికారులను కోరాం. ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు. తదుపరి సమావేశం నాటికి ఇదే పరిస్థితి కొనసాగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. దీనిపై ఎం హెచ్ ఓ ఎం ఏసుబాబు బదులిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని, వీధి కుక్కలను పట్టించి, వాటికి స్టెరిలైజేషన్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కౌన్సిలర్లు కొమరాబత్తిని జయపాల్, గోగిరెడ్డి మానస రెడ్డి మాట్లాడుతూ అమరావతి ప్లాట్స్ లో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, మున్సిపల్ చైర్ పర్సన్ కలిసి ప్రతిపాదించిన రోడ్ల నిర్మాణానికి మోక్షం లేదు. రోడ్లలో గుంతలు పూడ్చా లని కోరినా ఇంజనీరింగ్ అధికారుల నుంచి స్పందన లేదు. గుంతల రోడ్లలో ప్రజలు నిత్యం ప్రమాదాలకు గురవుతూ, ప్రాతినిధ్యం వహిస్తున్న కౌన్సిలర్లను దూషిస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఎందుకు స్పందించటం లేదంటూ నిలదీశారు. మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ బదులిస్తూ పనులు ఎప్పుడు ప్రారంభించేది కచ్చితంగా చెప్పలేమని, తాత్కాలికంగా గుంతలు పూడ్చేందుకు కాంట్రాక్టర్కు లిఖిత పూర్వకంగా ఆదేశిస్తామని చెప్పారు. 27వ వార్డులో మూడు పనులు ప్రతిపాదిస్తే ఏ ఒక్క పనిని చేపట్టలేదని వార్డు కౌన్సిలర్ బోయపాటి అరుణ ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రశ్నించారు. రెండు పనులను తక్షణమే ప్రారంభిస్తామని, మరో వర్కును అజెండాలో పొందుపరిచామని ఏఈ బదు లిచ్చారు. డంపింగ్ యార్డులో బయోమైనింగ్ పనులు ఎంత వరకు వచ్చాయి, యాప్యానికి గల కారణాలు తెలపాలని కౌన్సిలర్ రామయ్య కోరారు. అలాగే పట్టణంలో మున్సిపల్ ఆస్తులు ఏవైనా ఆక్రమణలో ఉన్నాయా, వాటిపై పూర్తి సమాచారాన్ని తదుపరి సమావేశంలో వెల్లడించాలని అధికారులను కోరారు.

టౌన్ ప్లానింగ్ అధికారులపై గరంగరం

సమావేశానికి టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అధికారులు హాజరు కాకపోవటం పట్ల వైస్ చైర్మన్ మాలే పాటి హరిప్రసాద్, కౌన్సిలర్ మొఘల్ రహమత్ బెగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన చైర్పర్సన్ టౌన్ ప్లానింగ్ అధికారులను సమావేశానికి పిలిపించాలని మున్సిపల్ ఇంజనీర్ను ఆదేశించారు. ఆయన సమా చారంతో ఏసీబీ వాణి వెంటనే కౌన్సిల్లో అడుగుపెట్టారు. వీడియో కాన్ఫరెన్స్లో ఉన్నట్లు బదులిచ్చారు . టౌన్ ప్లానింగ్ అధికారులు కౌన్సిలర్లకు కనీస గౌరవం ఇవ్వటం లేదని, ఫోనులకు స్పందించడం లేదని, తన వార్డులోని అనుమతులకు భిన్నంగా నిర్మిస్తున్న ఒక భవనాన్ని ఉపేక్షించి, మరో భవనాన్ని పగులగొట్టారని మాలేపాటి హరిప్రసాద్ కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. దానికి వివరణ ఇచ్చేందుకు ఏసిపి ప్రయత్నించినా, సంతృప్తి చెందలేదు. అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి 18 రోజులైనా కనీసం కౌన్సిలర్లకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనిపై దాదాపు గంటకు పైగా ఏసిపి, కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం కొనసాగడతో సభ్యులు కౌన్సిల్ నుంచి నిష్క్రమించారు. చర్చించేందుకు కోరం లేదని, అజెండా ఆమోదిస్తున్నట్టు చైర్పర్సన్ ప్రకటించడంతో సమావేశం ముగిసింది.

మాట్లాడుతున్న వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి : ఎమ్మెల్యే నశీర్

ప్రజాశక్తి–గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజాక్షేత్రంలోకి వెళ్లి స్వయంగా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శని వారం స్థానిక 11వ డివిజన్ చిద్వాయ్ నగర్ లో మునిసిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ప్రతి వీధిలోకి వెళ్లి శానిటేషన్ ను పరిశీలించారు. కాలువలు ఎన్ని రోజు లకు ఒకసారి తీస్తున్నారు ? పొడి చెత్త, తడి చెత్త వేరుగా తీసుకుం టున్నారా ? మంచినీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సిఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్య ంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గుంటూరు తూర్పు నియోజ కవర్గంలో వందల కోట్ల రూపాయ లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఆయా అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. రాష్ట్రం ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని, అమరావతి రాజధాని అద్భుతంగా నిర్మాణమ వుతోందని చెప్పారు. ఇలాంటి రాజధాని ప్రాంతంలో గుంటూరు ప్రజలకు ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో ఉద్యోగ, వ్యాపార అవకాశాలు మెరుగ్గా రానున్నాయని చెప్పారు. యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని అవకాశాలను అంది పుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమ ంలో ఏపీ మైనారిటీ కమిషన్ డైరెక్టర్ పఠాన్ జమీర్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాన్, ఎస్ ఏం మజేరుద్దీన్, హన్ను, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ వద్ద రౌడీషీటర్ల బైండోవర్

ప్రజాశక్తి – తెనాలి

పట్టణ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లను బైండోవర్ నిమిత్తం మండల ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్ కె.వి గోపాలకృష్ణ వద్ద శని వారం రాత్రి హాజరు పరిచారు. త్రీ టౌన్ సిఐ ఎస్ సాంబశివ రావు వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తం 25 మంది రౌడీ షీటర్ ను బైండోవర్ చేయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రౌడీ షీటర్లతో మాట్లాడారు. ఎలాంటి కేసులలో వారు నిందితులుగా ఉన్నారో తెలుసుకున్నారు. వారికి కౌన్సి లింగ్ నిర్వహించారు. బైండోవర్లో ఉన్న రౌడీషీటర్లు ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ప్రవర్తన మార్చుకొని, కుటుంబానికి, సమాజానికి ఉపయోగకరంగా గౌరవప్రదమైన జీవితం కొనసాగించాలని వారిని హెచ్చరించారు.

మద్యం కేసులో ముగ్గురు బైండోవర్

ప్రజాశక్తి–ఈపూరు : ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రొంపిచర్ల మండలంలోని ముగ్గురు వ్యక్తులను శనివారం బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ డి వెంకటేశ్వర్లు తెలిపారు. సంతగుడిపాడు గ్రామానికి చెందిన ఒకరు, కొత్తపల్లి, నల్లగార్లపాడుకు చెందిన వారిని రొంపిచర్ల తహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు.

ఆటో బోల్తాపడి ఒకరు మృతి

ప్రజాశక్తి – రెంటచింతల : మండల కేంద్రమైన రెంటచింతలకు సమీపంలోని గొట్టిముక్కల మేజర్కు సమీపంలో ఆటో బోల్తా పడడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ సీహెచ్ నాగార్జున తెలిపిన వివరాలిలా వున్నాయి. గురజాలలో క్యాటరింగ్ పనులు ముగించుకుని రెంటచింతలకు వస్తున్న ఆటో అతి వేగంతో బోల్తాపడింది. ఈ ఘటనలో రెంటాల గ్రామానికి చెందిన ఆడెపు మరియదాసు (32) తీవ్ర గాయాల పాలవ్వగా గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య దుర్గమ్మ ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

గాయపడిన హోంగార్డ్ మృతి

ప్రజాశక్తి–తెనాలి : రోడ్డు ప్రమాదంలో గాయపడిన హోంగార్డు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. త్రీ టౌన్ పోలీ సులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రం అమృతలూ రుకు చెందిన శ్రీనివాసరావు(37) పోలీస్ కంట్రోల్ రూమ్ పరిధిలో హోంగార్డుగా పట్టణంలో పనిచేస్తున్నాడు. ఈనెల 24న విధులు ముగించుకొని ఇంటికి వెళుతూ బైక్ మీద నుంచి పడి గాయపడ్డాడు. ప్రాథమిక చికిత్స అతనంతరం శ్రీనివాసరావును తెనాలి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ చెల్లింపులకు సులభ మార్గాలు

ప్రజాశక్తి–తెనాలిరూరల్

విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఆదివారం కూడా తెనాలి డివిజన్ పరిధిలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాల యాలు పనిచేస్తాయని ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సబ్ డివిజన్ తెనాలి టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బోరుగడ్డ అశోక్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే ఆన్లైన్ విధానంలో www.apcpdcl.in వెబ్సైట్ ద్వారా లేదా apcpdcl మొబైల్ యాప్, ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సులభంగా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చన్నారు. బిల్లులు సకా లంలో చెల్లించి సహకరించాలని వినియోగదారులను కోరారు.

ప్రకటన
మహారాజశ్రీ రేపల్లె జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
(జూనియర్ డివిజన్)
ఓ.యస్. నెం. 121/2024

బిట్వీన్ :
పెన్నేరు పవన్‌కుమార్ .... వాది / ప్లెయింటిఫ్
అండ్
చంద్రన్ డైరెక్టర్ ఆఫ్ ఈవోఫిన్ ఫైనాన్స్ (PVT)

పై నెంబరు దావాలో వాది ప్రతివాదిపై దావా దాఖలు చేసివున్నారు. శ్రీ కోర్టువారు అనేక పర్యాయములు సమన్లు పంపిననూ తీసుకొని వుండలేదు. అందువల్ల శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు పేపరు పబ్లికేషన్ ద్వారా ది. 17-12-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు ప్రతివాది స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరు కాగలరు. లేనిచో శ్రీ కోర్టువారు ఇచ్చే ఉత్తర్వులకు కట్టుబడి వుండగలరు.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

రేపల్లె.
ది. 29-11-2025

అందే శ్రీరామకృష్ణమూర్తి,
న్యాయవాది, అవనిగడ్డ.
సెల్ : 9290743518.

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA
O.P.No. 481 OF 2024

Between:
J Anjali ...Petitioner
AND
Pulla Rao Badineedi & Another ...Respondents

To,.
1. Pulla Rao Badineedi, S/o. Venkataiah Age: 36 years, Occ: Lorry Driver cum owner R/o. # 3-64, Kunkalagunta, Guntur, A.P 522615 ...R1

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M. V Act.

Please take notice that the above O.P. stands posted to 09-01-2026 appearance, you are required to appear before Hon'ble Court at 10: 30 am on the above date for your either in person or through an advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//

C.SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1#3 -125/36
Shanthinagar Colony, Uppal,
Hyderabad-39
Cell: 9440039530

నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
Debtor I.P. No. 61/2025

బిట్వీన్ :
1) Suvarna Patil
2) Vishal Kundalik Pawar ..... పిటీషనర్స్
ఎదిరి
Vara Lakshmi Nageswaramma and others
... రెస్పాండెంట్స్

To,
R4 : Pramodh Nikkam S/o Late Ramesh, D.No. 18-12, Market Street, Narasanna pet, Srikakulam
R6 : Ashok Malame, S/o Akshay Malame, D.No. 24/6-28, M.G. Road, Warna, Palana Taluka, Kothapur Dist, M.S.
R9 : Varadh Patil, S/o Pradeep Patil, D.No. B-1004, Basil Amara Datta Nagar, Jambhulwadi Road, Pune.
R10 : Sankar Ambawade, s/o Saheb Rao Ambawade, Chikhali Village, Haveli Taluka, Pune Dist.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 10-12-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది :10-12-2025

సిహెచ్.మైకెల్,
పిటీషనర్స్ తరఫు అడ్వకేట్,
తెనాలి. సెల్ నెం. 98487 69420

చెక్కుబుక్కులు పోయినవి

రావూరి వెంకటేశ్వర్లు, తండ్రి : సుబ్బయ్య అను నేను శ్రీ వారాహి బార్ అండ్ రెస్టారెంట్ నందు మేనేజర్‌గా పనిచేస్తున్నాను. ది.26-11-2025న నా మోటార్ బండి డిక్కీలో వున్న బ్యాంకు చెక్కు బుక్కులు దొంగిలించబడ్డాయి. సదరు తేదీన నా బండి పార్క్ చేసి నేను వేరే పనిలో వుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నా బండి డిక్కీ తాళం పగలకొట్టి అందులోని ఎటిఎం కార్డులు, కొంత నగదు, చెక్కుబుక్కులు (ఇందులో కొన్ని సంతకం చేసినవి కూడా వున్నాయి) దొంగిలించారు. చెక్కుబుక్కు వివరాలు :
కెనరాబ్యాంక్ మెయిన్ బ్రాంచి, గుంటూరు అకౌంట్ నెం. 0605101033355, ఎస్‌బిఐ బ్యాంక్ నగరం పాలెం అకౌంట్ నెం. 30683685914, ఎస్‌బిఐ బ్యాంక్ అద్దంకి కమర్షియల్ బ్యాంక్ అకౌంట్ నెం. 33939984936 ఈ అకౌంట్లకు సంబంధించి చెక్కులు పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల తెలియజేయగలరు.

ఇట్లు
రావూరి వెంకటేశ్వర్లు,
సెల్ : 8019196868, 9032326868

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE, SENIOR DIVISION, NARASARAOPET
I.P. NO. 14/2025

Beteen :
Thati Itham Raju .... Petitioner
Vs
Arubandla Nirmala and others
... Respondents

To,
R2 : Yadlapalli Sambasiva Rao, S/o Galaiah, R/o Hanuman Nagar, 3rd Lane, Near Takshasila School, Guntur Town and District.
R6 : Sivaratri Nageswara Rao, S/o Venkateswarlu, R/o Raninagaram (V), Addanki (M), Bapatla Dist.
R7 : Palaparthy Sivaiah, S/o Venkateswarlu, R/o Kodandarama Nagar, 1st Lane, Guntur Town and Mandal, Dist.

పై నెంబరు గల పిటీషన్‌లో మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అందజేయమని ఆర్డరు వేసివున్నారు. కావున ది. 18-12-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ యందు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదా : 18-12-2025

ఎం.హరీష్‌కుమార్,
న్యాయవాది, నరసరావుపేట.
సెల్ : 9000727483

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం. 76/2025

బిట్వీన్:
యరవేద కాంతారెడ్డి .... పిటీషనర్
AND
1) ముత్తా రామారావు
2) వల్లంబొట్ల ప్రసాద్
3) యలగాల గోపిరాజు
4) కొమ్మారి రెడ్డి సీత
5) బారెడ్డి శివ పార్వతి
6) రాయ శ్రీనివాస రెడ్డి
7) రెడ్డి సాంబశివరావు
8) కనిగిరి కుమారి
9) పల్లీ విశ్వవినాధ రెడ్డి
10) వంగురు శాంత కుమార్ రెడ్డి
11) వజ్రాల శ్రీనివాసరెడ్డి
12) అఫీషియల్ రిసీవర్ (గుంటూరు) ..రెస్పాండెంట్స్

పై నెం. ఐ.పిలో శ్రీ కోర్టువారు ఆర్1 నుండి ఆర్12 వరకు నోటీసులకు ఆర్డర్ వేసి ఉన్నారు. సదరు నోటిసులు ముట్టిన పిమ్మట ది.31.12.2025న ఉదయం 10:30 నిIIలకు పై కోర్టువారి ఎదుట స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది :31.12.2025

ఇట్లు
ఆచంట శ్రీనివాసరావు
మద్దాది పద్మావతి
న్యాయవాది,
గురజాల, పల్నాడు జిల్లా.

CHANGE OF NAME

I , **KARUMUDI VEERA VASANTHAM,** Resident of D.No. 4-2, Manukondavaripalem Village, Chilakaluripet Mandal, Palnadu Dist., A.P. I have changed my name from **CHIRRA VASANTHA KUMARI (Old Name)** to **KARUMUDI VEERA VASANTHAM (New Name)** hence forth i am being called **KARUMUDI VEERA VASANTHAM,** for all purposes.

12న అంగన్వాడీల ధర్నా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 12న కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని అంగన్వాడీలు ప్రకటించారు. ఈ మేరకు పిడుగురాళ్ల ప్రాజెక్టు అధికారి రాజేశ్వరికి సిఐటియు ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం ఇచ్చారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు షేక్.హజ్రా, సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పెరిగినధరలకు అనుగుణంగా వేతనాలు రూ.26 వేలకు పెంచాలని, ప్రీస్కూల్ పిల్లలకిచ్చే మెనూ చార్జీలను పెంచాలని, సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటీని వెంటనే అమలు చేయాలని, సంక్షేమ పథకాలనూ వర్తింపజేయాలని కోరారు. ఆయాలకు అర్హతను బట్టి అంగన్వాడీ వర్కర్‌గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో నాయకులు డి.శాంతమణి, శివరంజని, పద్మ, ధనలక్ష్మి, హేమలత, అరుణ ఉన్నారు.

30 మంది రక్తదానం

ప్రజాశక్తి - రెంటచింతల

రెడ్‌క్రాస్ సహకారంతో మండల కేంద్రమైన రెంటచింతలలోని సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ మేరీ కనకం ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించగా 30 మంది రక్తదానం చేశారు. వీరిలో వీఆర్వోలు శ్రీనివాసరావు, శంకర్‌రెడ్డి, నారాయణ, సత్రశాల దేవస్థానం ఈవో రామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు వెన్నపూసల శ్రీనివాసరావు, నవీన్‌రెడ్డి యువకులు ఉన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సాటి మనిషి ప్రాణాలు కాపాడటంలో రక్త దానం మించిన దానం లేదని, స్వచ్ఛందంగా రక్తదానానికి అందరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ గోవిందు బాలస్వామి, ఆర్ఐ మన్ మోహన్ ప్రసాద్, రెడ్‌క్రాస్ సొసైటీ కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, టెక్నీషియన్ సూపర్వైజర్ గోపి, టెక్నీషియన్స్ నవీన్, వీరయ్య, ఫణి, స్టాఫ్ నర్స్ స్వరూపరాణి పాల్గొన్నారు.

కెజిబివిలో ఆహార మహోత్సవం

ప్రజాశక్తి - వెల్దుర్తి

స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ఆహార మహోత్సవం నిర్వహించారు. మంచి పోషకాలను అందించేలా ఆహార పదార్థాలను తయారు చేసినట్లు ప్రిన్సిపాల్ గంగాభవాని తెలిపారు. చిరుధాన్యాలతో తయారు చేసిన జావా, డ్రై ఫ్రూట్స్‌తో లడ్లు, క్యారెట్ బీట్రూట్ జ్యూస్, వివిధ రకాల పండ్లతో జ్యూస్ తయారు చేసి వాటి ఉపయోగాలను విద్యార్థినులకు ఒకేషనల్ ట్రైనీ సౌభాగ్యం వివరించారు.

ఆహార మహోత్సవములో విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

అదరహో...
పిల్లల పండుగ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చదువులు, ర్యాంకులు వలలలో చిక్కుకున్న చిన్నారులకు బాలోత్సవాలు కొత్త ఉత్సాహాన్నిస్తున్నాయి. పల్నాడు బాలోత్సవం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి 3వ పిల్లల పండుగ నరసరావుపేట పట్టణంలోని ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో శనివారం ప్రారంభమవగా విద్యార్థులు తమ ప్రదర్శనలతో అదరహో అనిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, బహుముఖ పోటీలతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. రెండ్రోజుల పాటు సాగే ప్రదర్శనల్లో లఘు నాటికలు, శాస్త్రీయ నృత్యం, పాటలు, వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్, కోలాటం, హ్యాండ్ రైటింగ్, వ్యక్తిగత సైన్స్ ప్రయోగాలు, కథా రచన, కథా విశ్లేషణ, మ్యాప్, ఏక పాత్రాభినయం, మైమ్ గ్రూప్, మ్యూజిక్, మిమిక్రి, డిబేట్ గ్రూప్, క్విజ్ గ్రూప్, అంతర్జాలంలో అన్వేషణ వంటి పోటీలు నిర్వహించారు.

విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలను, సాంస్కృతిక, కళాత్మక ప్రతిభను బాలోత్సవాలు వెలుగులోకి తెస్తాయని సినీనటుడు నరేష్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. జిల్లాస్థాయి 3వ పిల్లల పండుగను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేదికను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలకు మెరుగుపెట్టుకోవాలని సూచించారు. బాలోత్సవాల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. వన్‌టౌన్ సిఐ షేక్. ఫిరోజ్ మాట్లాడుతూ పల్నాడు బాలోత్సవాలు ఇంత పెద్ద ఎత్తున కమిటీ సభ్యులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిన్నారుల సాంస్కఅతిక కార్యక్రమాలు పాఠశాల, కళాశాల రోజులు గుర్తుకు వచ్చాయన్నారు. ఎస్.ఎస్.ఎన్ కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని, ఇటువంటి కార్యక్రమాలు వారిలో ఒత్తిడిని తగ్గించడంతోపాటు స్టేజ్ ఫియర్ పోగొట్టడానికి, పోటీతత్వం, స్నేహభావం పెంపొందించడానికి ఉపకరిస్తాయని అన్నారు. ప్రదర్శనలను తిలకించిన టిడిపి కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, వి.కృష్ణయ్య, కనుమూరి లక్ష్మీ. ఇతర ప్రముఖులు విద్యార్థులను అభినందించారు. చదువులు, ర్యాంకులు కోసం ఒత్తిడికి గురవుతున్న చిన్నారులకు బాలోత్సవాలు కొత్త ఉత్సాహం నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి, వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. పల్నాడు బాలోత్సవం కమిటీ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, కట్టా కోటేశ్వరరావు, కోశాధికారి కోయా రామారావు కమిటీ సభ్యులు నెల్లూరి బ్రహ్మయ్య, షేక్ మస్తాన్‌వలి పోటీలను పర్యవేక్షించారు.

ఉత్సాహంగా పల్నాడు బాలోత్సవం ప్రదర్శనలను తిలకించి అభినందించిన ప్రముఖులు

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు ఐదురోజులపాటు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ కోరారు. విజయపురిసౌత్‌కు శనివారం వచ్చిన ఆయన స్థానిక లాంచి స్టేషన్ వద్ద విలేకర్లతో మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అందులో భాగంగా లేబర్ కోడ్‌లను తెచ్చిందని, వీటివల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోతారని చెప్పారు. పని భద్రత, పింఛను, కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ, బోనస్ వంటివి అమలు కావన్నారు. ఇప్పటికే నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాల్లేవని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కేంద్రం నిర్వీర్యం చేయడంతోపాటు ప్రైవేటీకరి స్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో హక్కులను కాపాడుకో వడానికి,

మాట్లాడుతున్న నాయకులు

ఉద్యోగ, ఉపాధి భద్రత కోసం కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జరిగే సిఐటియు మహాసభ జయప్రదానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.మహేష్, ఎస్.ఆంజనే యులు నాయక్, నాయకులు వి.వెంకట్రావు, టూరిజం డిపార్ట్మెంట్ యూనియన్ అధ్యక్షులు వీరారెడ్డి పాల్గొన్నారు.

విఆర్ఎల సమస్యలపై 5న ధర్నాలు

ప్రజాశక్తి - అమరావతి

గ్రామ రెవెన్యూ సహాయకుల మండల కమిటీ సమావేశం స్థానిక సిఐటియు కార్యాలయంలో సంఘం మండల అధ్యక్షులు రాజు అధ్యక్షత శనివారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి బి.సూరిబాబు, విఆర్ఎల సంఘం సత్తెనపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి సుబ్బారావు హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విఆర్ఎల సమస్యల్లో ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని, 8 ఏళ్లుగా జీతాలు పెరగకపోతే కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. తెలంగాణలో మాదిరి పేస్కేల్ అమలు చేయాలని, విఆర్ఎలకు అక్రమ డ్యూటీలను రద్దు చేసి ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఏళ్ల తరబడి నామినీలుగా కనిపిస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు. వీటితోపాటు ఇతర సమస్య పరిష్కారానికి 5వ తేదీన రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్‌ల వద్ద జరిగే ధర్నాల్లో విఆర్ఎలంతా హాజరవ్వాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు గణేష్, రజియా, భాగ్యలక్ష్మి, ఖాదర్‌బి, ప్రేమ్‌కుమార్, షేక్ హుస్సేన్, పూర్ణచంద్రరావు, కరిముల్లా, విఆర్ఎలు పాల్గొన్నారు

నైతికత, సృజనాత్మకత పెంచేందుకే బాలోత్సవం

క్రమశిక్షణ పెంపొందించాలి... మంగళగిరిలో మూడవ బాలోత్సవం ప్రారంభం..

ప్రమాణం చేస్తున్న బాలోత్సవ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - మంగళగిరి

బాలల్లో నైతికత, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంచే విధంగా బాలోత్సవం ఉపయోగపడుతుందని రోటరీ డిస్టిక్ చైర్ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ అన్నే రత్న ప్రభాకర్ అన్నారు. రెండు రోజుల పాటు జరిగే మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం మూడవ పిల్లల పండగ స్థానం అరవింద మోడల్ స్కూల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని అన్నే రత్న ప్రభాకర్, బాలోత్సవ పతాకాన్ని అమరావతి బాల ఉత్సవ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం మూడవ పండగ అధ్యక్షులు వి.వి.ప్రసాద్ అధ్యక్ష వహించారు. అన్నే రత్న ప్రభాకర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బాలోత్సవ కార్యక్రమం 1991 సంవత్సరం కొత్తగూడెంలో జరిగిందని అన్నారు. అయితే ఆ తర్వాత ఎక్కడ కనిపించలేదని, మంగళగిరిలో బాలోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అమరావతి బాలోత్సవ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం బాలోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా 50 చోట్ల జరుగుతున్నాయని తెలిపారు. బాలోత్సవం కమిటీ ఉపాధ్యక్షులు, సిఎటి అసోసియేషన్ అధ్యక్షులు జి.ఎస్.ఆర్.మోహన్ రావు మాట్లాడుతూ పిల్లల్లో బాధ్యతలు గుర్తు చేయడాని బాలోత్సవాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కమిటీ గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, కార్యదర్శి పి.రాజశేఖర్, గౌరవ సలహాదారులు వల్లభనేని వాణి, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, గౌరవ సలహాదారు వి.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో అమరావతి బాలోత్సవ బాధ్యులు పి.ఐజాక్‌న్యూటన్, కమిటీ కార్యదర్శి ఎస్ బాలకృష్ణ, మాజీ రోటరీ సభ్యులు గాజుల శ్రీనివాసరావు, అందే మురళి, కార్యదర్శి చాగంటి అరవింద్, సింహాద్రి సుమ, యు.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్.శాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. జానపద, శాస్త్రీయ నృత్యం, విచిత్ర వేషధారణ, దేశభక్తి గీతాలాపన, ఫ్యాన్సీ డ్రెస్, లఘు నాటిక, రైమ్స్ తెలుగు, ఇంగ్లీష్, చిత్రలేఖనం, వ్యాసరచన తెలుగు ఇంగ్లీష్, కవితా రచన తదితర పోటీలు నిర్వహించారు.

విజేతలకు బహుమతులు అందజేత

మంగళగిరి తాడేపల్లి బాలోత్సవంలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. జానపద నృత్యం, విచిత్ర వేషధారణ, దేశభక్తి గీతాలాపన, ఫ్యాన్సీ డ్రెస్, లఘు నాటిక పోటీలు, వ్యాసరచన తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో కవితా రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మందడం హై స్కూల్ విద్యార్థులు జానపద నృత్యం అలరించింది. ఎస్ ఎల్ చైతన్య హైస్కూల్ విద్యార్థినిలు క్లాసికల్ డాన్స్ చేశారు. కార్యక్రమంలో బాలోత్సవం రాష్ట్ర కన్వీనర్ పి.మురళీకృష్ణ, కమిటీ గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, అధ్యక్షులు వి.వి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్ శాంతి రెడ్డి, అమరావతి బాలోత్సవం బాధ్యులు ఐజాక్ న్యూటన్, నరసింహా రావు, కార్యదర్శి పి.రాజశేఖర్, సింహాద్రి సుమ, కోశాధికారి గాదె సుబ్బారెడ్డి, స్నేహ మహిళా మండలి అధ్యక్షు రాలు వల్లభనేని వాణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా బాలలు..

బాలోత్సవంలో 66 స్కూల్స్ నుండి 2000 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు తమలో ఉన్న కళా రూపాలను, సామాజిక చైతన్యాన్ని చూపించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఉన్న విద్యార్థులు పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జానపద నృత్యం, దేశభక్తి గీతాలాపన, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో ధైర్యంగా పాల్గొన్నారు.

విద్యార్థుల కళారూపాలు

జాబ్ మేళాకు హాజరైన విద్యార్థినులు

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - మంగళగిరి

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ తెలిపారు. ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో స్థానిక వీటిజేఎం & ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా శనివారం నిర్వహించామన్నారు. ఏడు నుంచిపదో తరగతి వరకు చదివిన వారు, ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ నర్సింగ్, హెూటల్ మేనేజ్‌మెంట్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ మేళాకు హాజరయ్యారు. 10 కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 260 మందిని ఎంపిక చేసి నియామాక ఉత్తర్వులు కూటమి నాయకుల చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు పొందిన ఉద్యోగస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివద్ధి అధికారి కె.సంజీవరావు. సీడప్ జేడీయం రాంబాబు, పిడి మెప్మా విజయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, దుగ్గిరాల అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ తాళ్ళ అశోక్ కుమార్ యాదవ్, వాసా పద్మ, షేక్ రియాజ్ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ధాన్యం దిగుబడి తగ్గిందని ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు రెండు తడవలు విత్తనాలు విత్తుకోవలసి వచ్చిందని దీనితో రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది ప్రభుత్వం పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని పెద్దపాలెం చిన్నపాలెం పేరు కలపూడి రేవేంద్రపాడు గ్రామాలలో పర్యటించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుపాను వస్తుందని భయంతో రైతులు ముందస్తు కోతలు ప్రారంభించారని దీనితో కోతలు కోసే యంత్రాలు డిమాండ్ పెరిగి రైతులు వద్ద ఎక్కువ వసూలు చేస్తున్నారన్నారు. రైతు సేవ కేంద్రాలలో తేమ శాతం మట్టి గడ్డలు తదితల నిబంధనలతో కొనుగోలు చేయడం లేదు ఆరు పోసి తీసుకురావాలని అంటున్నారు. రైతుల పంట మొత్తాన్ని 1797 రూపాయలు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జొన్నా శివశంకర్, మండల అధ్యక్షుడు యోగేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, సప్పిడి పాములు, సిహెచ్ రాంబాబు, మహిళా వెంకట్రావు, ఎలవర్తి శ్రీనివాసరావు, నగుళ్ళ గణేష్, నంబూరు యాకోబ్, ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు, అంగన్‌వాడీలు

సిఐటియు జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెదకాకాని

సిఐటియు 18వ అఖిలభారత మహాసభల పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ డిసెంబర్ 30 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పు చేసి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా గతంలో ఎనిమిది గంటల పని దినాన్ని ఇప్పుడు 12 గంటలు పనిచేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వం వచ్చి 16 నెలలు దాటినా గత ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలు అమలు చేస్తుందని ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని, అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 1810 మినీ వర్కర్లకు గైడ్‌లైన్స్ రూపొందించి అమలు చేయాలని, అంగన్‌వాడీలకు టీఏడీఏలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాన్నారు. సిఐటియు మండల కార్యదర్శి జి.రాజా రమేష్ మాట్లాడుతూ డిసెంబరు 12వ తేదీ గుంటూరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వరకుమారి, కె.పావని, పి.భాగ్యలక్ష్మి, ఇందు వాణి, ఎస్.సహజ, సి.హెచ్.ధనశ, కనకవల్లి తదితరులు పాల్గొన్నారు.

పల్నాడులో బాలోత్సవంలో బహుమతులు పొందిన శ్రీరామ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

బాలోత్సవంలో శ్రీరామ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వినుకొండ

నరసరావుపేటలో శనివారం జరిగిన పల్నాడు బాలోత్సవం పోటీలలో శావల్యాపురం శ్రీ రామ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బహుమతులు సాధించారు. స్థిరమైన ప్రపంచానికి గ్రీన్ టెక్నాలజీ అనే అంశంపై జరిగిన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో జిల్లాస్థాయి ప్రథమ స్థానాన్ని ఓ.స్వప్న, కన్సోలేషన్ బహుమతి బి.అనిల్ కుమార్ గెలుపొందారు. లఘు నాటికలలో రైతాంగ సమస్యలపై ప్రదర్శించిన నాటికకు జిల్లాస్థాయి తృతీయ స్థానాన్ని సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రత్నకుమారి కరస్పాండెంట్ కె.వి.ఆర్.మోహన్‌చంద్, ఉపాధ్యాయురాలు జె.శివ విద్యార్థులను అభినందించారు.

ఆర్డీఓకి వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

శ్రీ బసవేశ్వర విగ్రహ ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమాజంలో సమానత్వం, నైతికత, సేవా భావం, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ప్రముఖ సంత్-సమాజ సంస్కర్త శ్రీబసవేశ్వర విగ్రహాన్ని పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ఏర్పాటు చేయాలని అఖిల భారత జంగమ సమాజం (ఏబిజెఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు శంఖుల చంద్రశేఖర దేవర కోరారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి మురళికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు అల్వూరి శేఖర్ దేవర, కుంకం బాలు దేవర, ముగ్గ మల్లికార్జున దేవర, సామాజిక కార్యకర్తలు ఆవుల వెంకట రమణ, చిన్నబాబు పాల్గొన్నారు.

మేరీశౌరీలుకు ఘన సన్మానం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని లింగావపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా పనిచేస్తున్న ఎం.మేరీశౌరీలు శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేరీశౌరీలు వ్యాయామ ఉపాధ్యాయినిగా ఆమె తన విద్యార్థులను ఎందరినో జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారు చేశారని వక్తలు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.రామిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్, నరసరావుపేట డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి షేక్ మహబూబ్ సుభాని, గ్రామ సర్పంచ్ షేక్ కరిముల్ మహబూబ్ సుభాని, ఎంపీటీసీ సభ్యులు తోకల వీర రాఘవయ్య, ఎస్ఎంసి చైర్మన్ షేక్ జాన్ సైదులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - కారంపూడి

మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో యుటిఎఫ్ మండల కార్యవర్గ సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఇప్పటి వరకు మండల ఉపాధ్యాయులకు అందించిన పలు సేవ కార్యక్రమాల గురించి మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి.నరసింహారావు తెలిపారు. అనంతరం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బి.రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా జి.నరసింహారావు, గౌరవ అధ్యక్షులుగా పి.శివశంకర్, సహాయ అధ్యక్షులుగా బి.బాలోజీనాయక్, సహాయ అధ్యక్షురాలిగా బి.శివపార్వతి, కోశాధికారిగా నాగశేషుబాబు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఏ.శ్రీనివాసరావు (జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గి), ఎన్నికల పరిశీలకులుగా షేక్ జిలాని, జే.వాల్యా నాయక్‌లు హాజరయ్యారు. అనంతరం నూతన కార్యవర్గంచే వారు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఎస్.రాజారావు, పి.రఘుబాబు, ఎ.భిక్షమయ్య, పి.వేంకటేశ్వర్లు, సాంబయ్య పలువురు పాల్గొన్నారు.

రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : చీఫ్‌విప్ జీవీ

పంటను పరిశీలిస్తున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

రైతును రాజుగా చూడాలన్నదే రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యమని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు.నూజెండ్ల మండలం తలార్లపల్లిలో నిర్వహించిన రైతన్న- మీకోసం' శనివారం నిర్వహించారు. మిరప పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. మిరప సాగులో ఎదురవుతున్న సమస్యలు, ప్రస్తుత పంట పరిస్థితులు, ప్రభుత్వం నుంచి ఆశిస్తున్న సహాయం తదితర అంశాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం కర్షకుల కోసం చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సీజన్‌లో ఇప్పటికే 3లక్షల 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, 7వేల కోట్లకు పైగా చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు. కొన్ని 24 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని, అయిదేళ్ల వైకాపా పాలనలో పెట్టిన బకాయిలు కూడా కూటమి వచ్చాకే తీర్చామ న్నారు. రైతన్న కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఉద్యాన, పశుసంవర్ధశాఖ అధికారులు రైతులకు చేస్తున్న సూచనలుపాటించి, సాంకేతికత వాడి దిగుబడులు, ఆదాయం పెంచుకోవాలన్నారు.

ఏఎంరెడ్డి కళాశాల అధ్యాపకుడు మురళీకృష్ణకు డాక్టరేట్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామంలో గల ఎఎంరెడ్డి మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ముగ్గ మురళీకృష్ణ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఔషధ విశ్లేషణకు నూతన ప్రమాణాలపై చేసిన పరిశోధ నలకు గాను రాజస్థాన్ లోని కెరీర్ పాయింట్ యూనివర్సిటీ అత్యంత ప్రతిష్టాత్మకమైన పిహెచ్‌డి (డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ) పట్టాను అందజేసి సత్కరించింది. "డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ అనలిటికల్ మెథడ్ ఫర్ డేటర్మినేషన్ ఆఫ్ సెలెక్టెడ్ యాంటి హైపర్ టెన్సివ్, యాంటి వైరల్ డ్రగ్స్ & ఇట్స్ కంబైన్డ్ ఫార్మసిటికల్ డోసెజ్ ఫార్మ్స్" పై చేసిన విశ్లేషణ, నూతన ప్రమాణాలపై అందించిన పరిశోధనా పత్రానికి గాను రాజస్థాన్‌లోని కోటా కెరీర్ పాయింట్ యూనివర్సిటీ ముగ్గ మురళీకృష్ణకు ఈ నెల 27న అధికారికంగా డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. మురళీకృష్ణ పరిశోధనను ప్రొఫెసర్ టి.రాజ కుమారి, ప్రొఫెసర్ జి.కుమార స్వామి సంయుక్తంగా పర్యవేక్షించారు. డాక్టరేట్ పొందిన డాక్టర్ ముగ్గ మురళీకృష్ణను సెక్రటరీ & కరస్పాండెంట్ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

డాక్టరేట్ ప్రదానం చేస్తున్న యూనివర్సిటీ ప్రతినిధులు

ఆర్యవైశ్యుల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి - వినుకొండ

ఆర్యవైశ్యుల చిరకాల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ డుండి రాకేష్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాల నుంచి వచ్చిన ప్రతి అభ్యర్థన ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం కోసం 6.8 ఎకరాలు కేటాయించి అందులో 58 అడుగుల ఎత్తున ఆయన కాంస్య విగ్రహాన్ని వచ్చే ఏడాది మార్చిలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్మృతివనం లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఆయన వెంట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పెనుగొండ శ్రీనివాసరావు, అత్తులూరి సుబ్బారావు, మోటమర్రి నరసింహారావు, పువ్వాడ రామకృష్ణ ప్రసాద్, గట్టుపల్లి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, గజవల్లి నాగ పవన్ కుమార్, మండవ వెంకట కిరణ్ కుమార్ రెడ్డి, వెంకటరత్నం, సాయికుమార్, కాసుల వెంకట రవీంద్ర, గుడిపాటి శేష పద్మజ, పెండ్యాల సురేష్, బాబు రెడ్డి, నగేష్ తదితరులు ఉన్నారు.

వెదురు సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - నాదెండ్ల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన శాఖ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో నాదెండ్ల గ్రామంలో వెదురు సాగు, మార్కెటింగ్, విలువ వీధ్ధిపై అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రోగ్రెసివ్ ఫార్మర్ వెంకటేశ్వరరావు వెదురు సాగులో తమ అనుభవాలను పంచుకుంటూ వెదురు సాగుకు అనువైన నేలలు, నాటిన తర్వాత నిర్వహణ, నీటి అవసరం తక్కువగా ఉండటంతో వచ్చే లాభదాయకత, మొక్కల ఎంపిక, దఫదఫాలుగా వచ్చు దిగుబడి వంటి అంశాలను వివరించారు. అలాగే వెదురు మార్కెటింగ్ అవకాశాలు, ఫర్నీచర్ యూనిట్లు, అగరు మరియు దూపాల తయారీ సంస్థలు, పేపర్ పరిశ్రమలు, క్రాఫ్ట్ యూనిట్లు వంటి చోట్ల ఉన్న డిమాండ్ గురించి రైతులకు స్పష్టత ఇచ్చారు. జిల్లా ఉద్యాన అధికారి వెదురు సాగుని ప్రోత్సహించేందుకు నేషనల్ బ్యాంబూ మిషన్ ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వివరించారు. వెదురు సాగు రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచగల సామర్థ్యం కలిగిఉండటంతో రైతులు ఈ పంటను సాగు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి, వెంకటరావు, చిలకలూరిపేట ఉద్యాన అధికారి ఆర్.శ్రీలక్ష్మి గ్రామ వ్యవసాయ సహాయకులుతో పాటు ప్రోగ్రెసివ్ ఫార్మర్ వెంకటేశ్వరరావు, కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు హరిబాబు, మండల రైతు అధ్యక్షులు సూర్య నారాయణ పాల్గొన్నారు.

మైక్ సెట్ అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ సభ్యులు శనివారం మైక్ సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోధ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు సహకారంతో రోటరీ క్లబ్ మైకు సెట్‌ను అందజేశారు. రోటరీ అధ్యక్షులు యేరువ వెంకట నారాయణ మాట్లాడుతూ మున్ముందుకు మరింత సహకారం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రోటరీ జోనల్ చైర్మన్ (ఎన్విరాన్మెంట్) ఆలా శ్రీనివాసరావు, రోటరీ డైరెక్టర్, ఆంగ్ల అధ్యాపకులు కరీముల్లా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది

హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - దుర్గి

పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో భాగమైన డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్ (2) ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన ర్యాలీ శనివారం మాచర్ల పట్టణంలో నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పల్నాడు డిసిహెచ్ఎస్ ప్రసూన, మాచర్ల ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కేపీ చారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి ఏ విధంగా వస్తుంది అనే విషయం తెలుసుకోవాలన్నారు. హెచ్ఐవి పరీక్ష ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తారని, పరీక్ష యొక్క ఫలితాలు గోప్యంగా ఉంచుతారని అన్నారు. కార్యక్రమంలో సురేష్, ఫ్లోరెన్ సిస్, బి. శ్రీనివాసరావు, మాధురి, నాగేశ్వరరావు, రాణి, రీడ్స్ ప్రతినిధులు, మహిమునిషా, వైద్య సిబ్బంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

చిలకలూరిపేట క్లబ్‌కు 10సేవా పురస్కారాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక వాసవి క్లబ్(768)వారు చిలకలూరి పేట 10 సేవా పురస్కారాలు గెలుచుకుని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని క్లబ్ అధ్యక్షులు ఐ.వెంకటప్రసాద్ శనివారం తెలిపారు. శుక్రవారం గుంటూరు 2025వ సంవత్సరానికి పురస్కార అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వెంకటప్రసాద్ పలువురు క్లబ్ అధ్యక్షులు సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కొత్త మాను పూర్ణచంద్రరావు, ట్రెజరర్ శనగపల్లి వెంకటేశ్వరరావు, రీజియన్ చైర్మన్ రాచుమల్లు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మస్తాన్ వలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన షేక్ మస్తాన్ వలి ఎన్నికయ్యారు. శుక్రవారం విజయవాడలో రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్య క్షులు ఐ.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జయరాజు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు శివకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ధాన్యాన్ని రైతులు వెంటనే మిల్లుకు తరలించాలి : జెసి

ప్రజాశక్తి - కొల్లిపర

ఈ మని గ్రామంలో రెవెన్యూ వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచనలు చేస్తున్న జాయింట్ కలెక్టర్

రైతులు ధాన్యాన్ని వెంటనే తమ సొంత వాహనాలలోనైనా ప్రభుత్వము కేటాయించిన మిల్లు లకు తరలించాలని గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. మండల పరిధిలోని తూములూరు గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీ వాత్సవ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో తూములూరు, కొల్లిపర, చివలూరు, దావులూరు, చక్రాయపాలెం తదితర క్లస్టర్లలో ఇప్పటివరకు 580 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వాతావరణ శాఖ తుపాన్ హెచ్చరికలు చేయటంతో రైతులందరూ సుమారు 5 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని హార్వెస్ట్ చేసి రోడ్లపై ఆరబోశారని చెప్పారు. మండలంలో సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి ఉన్నదని అన్నారు. రైతులకు దాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, గోతాలు, లారీల రవాణా సౌకర్యం, జిపిఎస్ సమస్య తలెత్తకుండా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రభుత్వ యంత్రాంగానికి పలు సూచనలను తెలియజేశారని వెల్లడించారు. కృష్ణ, గుంటూరు, బాపట్ల జిల్లాలలో ధాన్యం పంట ఒక్కసారిగా కోతకు రావడంతో గోతాలు, టార్పాలీన్ పట్టాలు, లారీల సమస్యలు వచ్చినట్లయితే వెంటనే మండల స్థాయి అధికారులకు తెలియపరచాలని వెల్లడించారు ప్రస్తుత పరిస్థితుల్లో జిపిఎస్ ఉన్న వాహనాల కాక లేని వాహనాలకు కూడా అనుమతి ఇచ్చామని ఆయన తెలిపారు వీరి వెంట తాసిల్దార్ జి సిద్ధార్థ, జనసేన నాయకులు అడపా నారాయణరెడ్డి, కట్టా శ్రీహరి రెడ్డి వీఆర్వో రామారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి దుగ్గిరాల :** జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీ వాస్తవ ఈమని గ్రామంలో ఉన్న రైస్ మిల్లును పరిశీలించారు. ఇప్పటివరకు మూడు ట్రక్కుల ధాన్యం ఇతర మండలాల నుండి వచ్చినట్లు తాసిల్దార్ ఐ సునీత తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోవాలని దళారులకు అమ్మి నష్టపోవద్దని వ్యవసాయ శాఖ జెడి పద్మావతి రైతులను కోరారు. మండలంలోని ఈ మనీ గ్రామంలో శనివారం పర్యటించి ఆమె రైతులతో మాట్లాడారు. ఏ ఒక్క రైతు కూడా నష్టపోకూడదు అని అందరు రైతులకు మద్దతు ధర లభించేటట్లు చూడాలన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చిలువూరు గ్రామంలోని మైనార్టీ కాలనీలో శనివారం రూ.5లక్షల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డుకు ఎంపీపీ షేక్ జబీన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అధ్వాన్నమైన రోడ్లపై ప్రయాణించి అనేకమంది గాయపడటం ప్రాణాలు కోల్పోవటం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం రోడ్లను నిర్మించడమే కాదు అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ రోజా మరియమ్మ , టిడిపి నాయకులు తోటకూర సీతారామయ్య గ్రామ కార్యదర్శి ఎం శరత్ తదితరులు పాల్గొన్నారు.

కలిమి శ్రీ అభినందిస్తున్న మంగళగిరి సాహితి కళావేదిక సభ్యులు

కలిమిశ్రీకి సాహితీ కళావేదిక సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

మల్లెతీగ మాస పత్రిక సంపాదకులు కలిమిశ్రీ సేవలను గుర్తించిన మంగళగిరి సాహితీ కళావేదిక శుక్రవారం రాత్రి కలిమిశ్రీని ఘనంగా సత్కరించింది. పాత మంగళగిరిలోని పొట్లాబత్తుని వెంకటేశ్వరరావు (లక్ష్మి శారీస్) కళా నిలయంలో జరిగింది ఈ కార్యక్రమానికి మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు అధ్యక్షత వహించి మాట్లాడుచూ కలిమిశ్రీ తన చిన్నతనం నుంచే కళా, సాహితి రంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తూ ఆ రంగాలకు చెందిన వారిని అక్కున చేర్చుకునే మనస్తత్వం కలిమిశ్రీ ది అన్నారు. ఈనాడు విజయవాడ మహానగరంలో రెండు రాష్ట్రాల సాహితీ కళా ప్రియులను పిలిపించి జాతీయ సాంస్కతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన ఘనత కలిమిశ్రీకే దక్కుతుందన్నారు. మంగళగిరి బుద్ధ విహార వ్యవస్థాపకులు రేకా కష్ణార్జునరావు మాట్లాడుతూ వత్తిని ప్రవత్తిని అనుసంధానం చేసి సాహితీ కళా రంగాల ఉన్నతికి కషిచేస్తున్న కలిమిశ్రీ విశిష్ట వ్యక్తిత్వాన్ని వివరించారు. విజయవాడ పుర ప్రముఖులు గోళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ గత దశాబ్దకాలానికి పైగా కలిమిశ్రీ గారితో గల సాన్నిహిత్యాన్ని, ఆయన ప్రయాణన్ని తెలియజేసి అభినందించారు. ఆంధ్ర నాటక కళా పరిషత్ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

లైంగిక దాడులపై అవగాహన

ప్రజాశక్తి- తాడేపల్లి

గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఉండవల్లి ఎంపిపి స్కూల్ దగ్గర శనివారం బాలికలపై లైంగిక దాడులు గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు నిర్వహించారు. గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ విద్యా మాట్లాడుతూ ప్రతీ 5 మంది బాలికల్లో ఒకరు వేధింపులకు గురవుతుండగా, 10 నిమిషాలకు ఒక బాలిక హింసకు బలై పోతుండటం కచ్చితంగా ఆందోళ కలిగించే విషయం అని చెప్పారు. ఇటువంటి దాడుల్లో ఎక్కువగా తెలిసిన వ్యక్తులే పాల్గొనడం విశేషం. బాలికలపై జరిగే లైంగిక దాడులు భారతదేశంలో గణనీయంగా పెరుగుతున్న సమస్య అని ఉద్ఘాటించారు. ఈ ఘటనల్లో చిన్నారులకు ఎవరికి చెప్పుకోవాలి అనే విషయం లో అవగాహన లేకపోవటమే కాకుండా, మానవ మగాళ్లు వారిని బలవంతంగా వేధించడం, బెదిరించడం లాంటి పైశాచికత్వం ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. బాలలపై లైంగిక దాడులను నిరోధించేందుకు పోక్సో చట్టం అమలు లో ఉందని, ఈ చట్టం ప్రకారం దోషులకు 10 నుండి 20 సంవత్సరాల జైలు శిక్ష లేదా జీవిత ఖైదు కూడా విధించబడుతుంది అని, ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదవుతున్నా, బాధితులకు సరైన న్యాయం అందించ డానికి ఇంకా గడువు, విధానాలకు మార్పులు అవసరం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు, .కె అనూష ఎననాగమణి, పి అనిల్ కుమార్, బాబు జగ్గజ్జీవన్ రావు బాలల పార్లమెంట్ పిల్లలు పాల్గొన్నారు.

361 వరోజుకు సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 361 రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఏనుగులరమాదేవి, ఈధులముడి శారమ్మ, మల్లే శివకుమారి, దేరంగుల రమణమ్మ,దర్శినాగమల్లేశ్వరి కూర్చున్నారు. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి విదుర్గారావు, సిపిఐ నాయకులు వెంకటయ్య, యూనియన్ నాయకులు కే స్టీవెన్, తుపాకుల నాగేశ్వరావు, ప్రారంభించారు.కార్యక్రమం లో పిచ్చయ్య, గురవయ్య, డి నాగేశ్వరావు, బి అంకయ్య, ఆశీర్వాదం, బిపిసోబు, ఇజ్రాయెల్, హగ్గయ్య మహిళలు పాల్గొన్నారు.

రూ.లక్షన్నర ఎల్వోసీ చెక్కు అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న ఉండవల్లి గ్రామానికి చెందిన సింగంశెట్టి వెంకటశివమ్మకి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,50, 000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) చెక్కును బాధితుని ఇంటికి వెళ్ళి శనివారం అందజేశారు. ఈ సందర్భ ంగా మంత్రి నారా లోకేష్‌కు శివమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దాసరి కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా నరేంద్ర, గాదె బసివిరెడ్డి, సోమారావు, ప్రశాంత్, డీకొల్లు చైతన్య, యర్రంశెట్టి రాము ఉన్నారు.

మాట్లాడుతున్న డిపిఓ నాగసాయి కుమార్

పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - తెనాలి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజారోగ్యం సుభిక్షంగా ఉంటుందని జిల్లా పంచాయతీ అధికారి బివి నాగసాయి కుమార్ అన్నారు. రూరల్ గ్రామం అంగలకుదురులో శనివారం పర్యటించిన ఆయన పారిశుధ్యాన్ని పరిశీలించారు. ప్రజలతో మాట్లాడారు. పారిశు ధ్యం పై ప్రజలకు అవగాహన కలిగిస్తూ తడి, పొడి చెత్త వేరు చేసి పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు అందించాలని చెప్పారు. మెరుగైన పారిశుధ్యం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. చెత్తను రోడ్లపైన, కాల్వల్లో వేయకూడదని, చెత్త సేకరణ సభ్యులకు అందిస్తే క్రమ పద్ధతిలో దానిని బయటకు తరలించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆయన వెంట రిసోర్స్ పర్సన్ అనసూయ, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

షర్మిలతో పొన్నూరు కాంగ్రెస్ నేతల భేటీ

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు అసెంబ్లీ కాంగ్రెస్ నాయకులు అందే దిలీప్ నేతృత్వంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డిని శనివారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో కలిశారు. పొన్నూరు కోఆర్డినేటర్ గాదె నాగేశ్వరరావు రాజీనామాతో ఏర్పడిన ఖాళీ నేపథ్యంలో నియోజకవర్గ పరిస్థితులను దిలీప్ షర్మిలకు వివరించారు. డిసెంబర్ 2న పొన్నూరులో ఏఐసీసీ అబ్జర్వర్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - పొన్నూరు

నాట్కో ఫార్మా లిమిటెడ్ చైర్మన్ నన్నపనేని వెంకయ్య చౌదరి జన్మదినం సందర్భంగా నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గోళ్లమూడిపాడులో ట్రస్ట్ కార్యాలయంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్, బృంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గుంటూరు వారి ఆధ్వర్యంలో కంటికి సంబంధించిన, కీళ్లనొప్పులు, షుగర్ మరియు బిపి, థైరాయిడ్ వ్యాధులకు వైద్యం అందించి మందులు ఉచితంగా అందజేశారు. మెడికల్ క్యాంపులో 357 మంది నమోదు చేసుకున్నారని, 283, జనరల్ చెకప్ 109 మంది, ఎముకలు కాళ్ల నొప్పులు సంబంధించి 138 మంది పాల్గొన్నారు. కళ్లకు సంబంధించి 283 మందికి నాట్కో ట్రస్ట్ తరఫున ఉచితంగా కళ్లద్దాలు ఇవ్వబడునని, మరియు సర్జరీలు ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని ట్రస్టు కోఆర్డినేటర్ రమణారెడ్డి తెలిపారు.

రైస్ మిల్లులో మంత్రి మనోహర్ తనిఖీలు

ప్రజాశక్తి - పొన్నూరు : పొన్నూరులోని రైస్ మిల్లును మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. మిల్లులో ఉన్న బియ్యం నిల్వలు పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు మీరి రేషన్ బియ్యం మిల్లులో పట్టుపడితే మిల్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం రైతుల ధాన్యం కల్లాలను పరిశీలించారు. ఆయన వెంట జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఉన్నారు.

ధాన్యానికి మద్దతు ధర లేక రైతులు ఆందోళన

ప్రజాశక్తి–తెనాలిరూరల్

గత ఏడాది మీద ఈ సంవత్సరం ధాన్యం దిగుబడితో పాటు ధర కూడా తగ్గటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అన్నారు. శనివారం గోలిడొంక, నేలపాడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవరపు నాగమల్లేశ్వరరావు, దొడ్డపనేని సురేష్, పాలేటి వాసు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐదు నుండి పది బస్తాలు దిగుబడి తగ్గిందని తెలిపారు. 2024 లో 40, 45 బస్తాలు దిగుబడి వచ్చిందని, బస్తా ధాన్యం రూ.1700, రూ. 1800 ధర పలికిందని గుర్తుచేశారు. ప్రభుత్వానికి విక్రయించాలంటే సవాలక్ష సమస్యలతో అవస్థలు పడేకంటే ధాన్యం దళారులకు విక్రయించడం సులభతరమన్నారు. సాంబిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో 17శాతం చూపించే తేమశాతం మిషన్లు మిల్లర్ల వద్దకు వెళ్లేసరికి 21 శాతం చూపించటం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. అధికారులు తేమశాతాన్ని, మిషన్లను సరిచేయాలని రైస్ మిల్లర్ల ఆగడాలు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాతావరణ శాఖ తుపాను హెచ్చరికలు జారీ చేసిన ప్రభుత్వం రైతులకు టార్పాలిన్లు అందజేయకపోవడం శోచనీయమన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలిచ్చే వరకూ పోరాటం

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలము లేని నిరుపేదలకు ఇళ్ల స్థలం ఇచ్చేవరకు పోరాటం చేస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి వి వి జవహర్లాల్ అన్నారు. మంగళగిరి పట్టణంలోని ఒకటో వార్డులో ఇళ్ల స్థలాల అర్జీలు పెట్టుకొనగా అధికారులు ఇచ్చిన స్లిప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జవహర్లాల్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం పేదలు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని అన్నారు. పట్నాలలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇస్తానని కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ప్రజలకు హామీ ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల స్థలాల కోసం కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ కన్వీనర్ గా కుప్పం శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్వరలయ తెనాలి ఉత్సవ్ ప్రారంభం

ప్రజాశక్తి తెనాలి

పట్టణానికి చెందిన స్వరలయ సంగీత సాంస్కృతిక సంస్థ ఉత్సవం శనివారం రాత్రి ప్రారంభమైంది. సంస్థ వ్యవస్థాపకులు లక్కరాజు సాయి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉత్సవాలలో అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళల కాణాచి తెనాలిలో కళాకారులను ప్రోత్సహించేందుకు స్వరలయ వేదిక ఏర్పాటు చేసి 25 సంవత్స రాలు నిర్విఘ్నంగా కొనసాగించటం ప్రశంసనీయమని అన్నారు. సంస్థ నిర్వాహకులను అభినందించారు. రెండు రోజులపాటు జరిగే కార్యక్రమం వివరాలను నిర్వాహకులు సాయి వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ, ఏపీ జేఏసీ చైర్మన్ బి వెంకటేశ్వర రావు, తోటకూర వెంకట రమణారావు తదితరులు పాల్గొన్నారు.

బిపిఎస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ నుండి అనుమతి లేకుండా, ప్లానుకు భిన్నంగా ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీకి ముందు నిర్మించిన భవనాలను బిపిఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకొనే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.225 జారీ చేసిందని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిపిఎస్‌కి ఉత్తర్వులు జారీ చేసిన నాటి నుండి 120 రోజులు మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. 1997 డిసెంబర్ 1కి ముందు నిర్మాణం చేసిన భవనాలకు పీనల్ ఛార్జీల్లో 25 శాతం, 60 చదరపు గజాల్లో జి ప్లస్ వన్ నివాస భవనాలకు ప్రభుత్వం మినహాయింపు కల్పించిందన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ లైసెన్స్ పొందిన ఇంజినీర్ల ద్వారా తమ భవనం ప్లాన్, దస్తావేజులు, పన్ను రశీదు, ఈసి, మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్, గతంలో ఉన్న భవన ప్లాన్, ప్రస్తుత భవనం ఫోటోలు 2, కొన్ని అండర్ టేకింగ్ లెటర్స్, రూ.10 వేలు చలానా చెల్లించి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అనుమతి లేని లేఅవుట్‌లో నిర్మాణం చేసిన భవనాలు కూడా ఎల్ఆర్ఎస్ పీనల్ చార్జీలు చెల్లించి, ఎల్ఆర్ఎస్ నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే ప్లాన్ లేకుండా అనధికారికంగా చేసున్ననిర్మాణాల జాబితా సచివాలయాల వారీగా తీసుకున్నామని, వాటిని రోజువారీ ప్రణాళిక మేరకు తొలగిస్తున్నామన్నారు.

అంతర్‌జిల్లా దొంగల అరెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురు అంతర్ జిల్లా నిందితులను అరెస్ట్ చేసి వారి వద్దనుంచి రూ.12 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సిసికెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను గుర్తించినట్టు తెలిపారు. ఈనెల 3వ తేదీన మేడికొండూరులోని ఒక ఇంట్లో ఇంటికి తాళ్లము వేసి, వారి ఇంటిముందు గల రేకుల గదిలో యజమాని నిద్రపోతుండగా రాత్రి వేళ గుర్తు తెలియని దొంగలు ఇంటి తలుపు తాళం పగులకొట్టి, బీరువా తెరిచి చేసి, అందులో ఉన్న షుమారు 86 గ్రాములు బంగారపు వస్తువులు, సుమారు 150 గ్రాములు వెండి వస్తువులు, రూ.40 వేల డబ్బులు దొంగిలించుకుని పోయినారని ఫిర్యాదు అందిందన్నారు. దీనిపై దర్యాప్తు చేయగా నిందితుల ఆచూకి తెలిసిందన్నారు. పేరేచర్ల పలకలూరు రోడ్డులోని తెల్లక్వారి డొంక వద్ద వాహనములు తనికీ చేస్తూ, బైకుపై వెళ్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా వివరాలు బహిర్గతం అయ్యాయని తెలిపారు. ఈ విచారణలో ముగ్గురు నిందితులు గతంలో నేరచరిత్ర కలిగి ఉన్నట్టునిర్ధారణ అయిందన్నారు. వారు ఎంచుకున్న ప్రదేశాలలో పగలు సమయములో రక్కీ నిర్వహిస్తూ, రాత్రి సమయాలలో దొంగతనాలు చేస్తూ వచ్చిన డబ్బులు పంచుకుని వారి జల్సాలకు వాడుకుంటూ ఉంటారని తెలిపారు. నిందితులు దేవరకొండ రాంబాబు (విజయవాడ), తుపాకుల వెంకటేష్, బొమ్మల విజయ్ (చిలకలూరిపేట)గా గుర్తించామన్నారు. గతంలో వీరు పాలడగు, పలు దేవర్లపాడు, మర్రిచెట్టు పాలెం లో దొంగతనాలు చేసినట్లు తెలిపారు. ముగ్గురు నిందితుల వద్ద నుండి సుమారు 88 గ్రాముల గ్రాముల బంగారం, 82 గ్రాముల వెండి, ఒక పల్సర్ బైకు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దేవరకొండ రాంబాబు అనే నిందితుడిపై తెలంగాణ, ఎపిలో కలిపి 120 దొంగతనం కేసులు ఉన్నాయన్నారు. తుపాకుల. వెంకటేష్ అనే నిందితుడుపై తెలంగాణాలో మరియు ఎపిలో చాలా కేసులలో ముద్దాయిగా ఉన్నట్లు, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, భువనగిరి, సూర్యా పేటలో అనేక బైకులు దొంగతనాలు చేసినట్లు సుమారు 50 కేసులు, బొమ్మలవిజయ్ అనే నింది తుడిపై చిలకలూరిపేట, మార్టూరు, వట్టిచెరుకూరు, నర్సరావు పేటలో మర్డర్ కేసు, దొంగతనం కేసు, దొంగనోట్ల కేసు ఉన్నట్లు చెప్పినాడు. మొత్తము షుమారు 8 కేసులు ఉన్నాయని తెలిపారు. మేడికొండూరు సీఐ షేక్.నాగూర్ మీరా ని, ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా, వారి సిబ్బందిని అభినందించారు.

పలువురు శానిటరీ, టౌన్‌ప్లానింగ్ అధికారుల సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు

కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యం, ప్రజలకు అందించే సేవల్లో భాధ్యతారాహిత్యంగా ఉండే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం హౌసింగ్ బోర్డ్‌కాలనీ, ఎన్జీఓ కాలనీ, నల్లకుంట ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నశానిటరీ సూపర్వైజర్ ఏ.రాజేష్, ఇన్స్పెక్టర్ టి.ప్రభుదాసు, ప్లానింగ్ కార్యదర్శి అయ్యప్ప, టిపిబిఓ విష్ణువర్ధనరావును విధుల నుండి సస్పెండ్, అప్కాస్ కార్మికురాలు ఎం.మార్తమ్మను అప్కాస్ నుండి తొలగించాలని, రోజువారీ కార్మికురాలు వీరమ్మను విధులకు నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజారోగ్య విభాగానికి అధిక ప్రాధ్యానత ఇస్తూ, అదనపు కార్మికులు, వాహనాలు అందించినా అధికారులు, కొందరు కార్మికుల నిర్లక్ష్య వైఖరి కారణంగా పారిశుధ్య పనులపై ప్రజల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ప్రతి డివిజన్‌కు వ్యర్థాల తరలింపు కోసం ట్రాక్టర్, ఎస్ఎస్‌లకు ప్రత్యేకంగా చెట్ల కొమ్మలు, ఇతర వ్యర్థాలు తరలించడానికి ఒక ట్రాక్టర్ కేటాయించినా పారిశుధ్య పనుల్లో మెరుగుదల లేదన్నారు. ఎన్‌జిఓ కాలనీ, హౌసింగ్‌బోర్డ్ కాలనీల్లో పలు ప్రాంతాల్లో చెత్త కుప్పలు రోజులతరబడి పేరుకు పోయాయన్నారు. రోజువారి చెత్త సేకరణ చేయడంలో, ప్రజలకు తడిపొడిగా వ్యర్థాలు విభజన చేసి ఇవ్వాలని అవగాహన కల్గించడంలో తీవ్ర నిర్లక్ష్య వైఖరి... గతంలో పలుమార్లు హెచ్చరించినా పనితీరు మార్చుకోకపోవడంతో ఎస్ఎస్ రాజేష్, ఇన్స్పెక్టర్ ప్రభుదాసు, కార్మికులు మార్తమ్మ, వీరమ్మలపై చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలు జరుగుతున్నా ప్రేక్షక పాత్ర వహించిన ప్లానింగ్ కార్యదర్శి అయ్యప్ప, టిపిబిఓ విష్ణువర్ధన్ రావులను సస్పెండ్ చేశామని తెలిపారు. రానున్న కాలంలో డివిజన్ల వారీగా ఆకస్మిక తనిఖీలు చేస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తామని హెచ్చరించారు.పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఐసి పరిరక్షణకు పునరంకితం కావాలి

వివికె సురేష్ ఉద్యోగ విరమణ సభలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

ఎల్ఐసి సంస్థలో 35 సంవత్సరాలు పని చేసి, సంస్థ పరిరక్షణకు రాజీలేని కృషి చేసిన వివికె.సురేష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ జాయింట్ సెక్రెటరీ వివికె.సురేష్ ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక రాజేంద్ర నగర్‌లో యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సభ నిర్వహించారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ అధ్యక్షతన జరిగిన సభలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సురేష్ కుటుంబ ధర్మాన్ని, వృత్తి ధర్మాన్ని, సామాజిక ధర్మాన్ని పూర్తిస్థాయిలో నెరవేర్చారని అన్నారు. ఉద్యోగిగా కష్టమర్లకు సేవలు అందిస్తూనే సంస్థ పరిరక్షణకు యూనియన్ నాయకుడిగా పనిచేశారని, విస్తృత కార్మిక వర్గ ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు. సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య మాట్లాడుతూ సురేష్ మిలిటెంట్ నాయకుడని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం తూచ తప్పకుండా నిలబడటమే మిలిటెన్సీ అన్నారు. సామరస్య ధోరణిలో హక్కుల సాధన కోసం పట్టువిడవకుండా పోరాడారన్నారు. నిరంతరం అధ్యయనం చేయటం శీలి అని, నేటి తరం ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వాటా పెంచటం, ఎల్ఐసి వాటాల విక్రయం వంటి అనేక ప్రమాదాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రోగ్రెసివ్ ఆలోచనలు ప్రమాదంలో పడుతున్నాయని, వాటిని కాపాడుకోవాలన్నారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.సుధాకర్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగిగా సంస్థ అభివృద్ధికి కృషి చేయటంతోపాటు, ఉద్యోగుల హక్కుల కోసం, సంస్థ పరిరక్షణ కోసం పనిచేయటం అభినందనీయం అన్నారు. ఏజెంట్స్ అసోసియేషన్ ఆలిండియా జనరల్ సెక్రెటరీ మార్కండేయులు మాట్లాడుతూ ఎల్ఐసిలో ఉద్యోగ జీవితం ప్రారంభించిన నాటి నుండి సురేష్ సామాజిక ధృక్పదంతో అన్ని విభాగాల ఉద్యోగులతోనూ కలిసి సంస్థ పరిరక్షణ కోసం కృషి చేశారన్నారు. కిషోర్ మాట్లాడుతూ సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో ఎల్ఐసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, సంస్థ పరిరక్షణ కోసం జరిగిన అనేక ఉద్యమాలలో, ముఖ్యంగా ఉద్యమాన్ని ప్రజలతో అనుసంధానం చేయటంలో విశేషమైన కృషి చేశారన్నారు.విలువలకు పెట్టింది పేరని, సైద్ధాంతిక శిఖరం అని కొనియాడారు. యూనియన్ విశాఖ డివిజన్ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ ఎల్ఐసిని రూల్ చేయటానికి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలనే ప్రభుత్వం నిర్ణయం ప్రమాదకరమని, సురేష్ వంటి నాయకుల స్ఫూర్తితో ఈ విధానానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. సురేష్ మాట్లాడుతూ ఎల్ఐసి అనేక సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. ఎన్ని ఆటంకాలు ఉన్నా సంస్థను వెనక్కి నెట్టటం ఎవరి తరం కాదని, అటువంటి పరిస్థితే వస్తే ప్రజలే సంస్థను కాపాడుకుంటారని అన్నారు. దేశంలో మౌలిక వసతుల కల్పన ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఎల్ఐసి ముఖ్యభూమిక పోషిస్తుందని చెప్పారు. అందరం కలిసి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు, ఉద్యోగులు సురేష్, రాధ దంపతుల్ని ఘనంగా సత్కరించారు.

సురేష్ దంపతుల్ని సత్కరిస్తున్న కెఎస్ లక్ష్మణరావు, యూనియన్ నాయకులు

మలి విడత భూ సమీకరణకు ఖేదం-మోదం

రాష్ట్ర రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా మలి విడత భూ సమీకరణకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రభుత్వం నిర్ణయంపై రైతులల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అవుతోంది. పలువురు రైతులు సానుకూలంగా ఉండగా మరికొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే రాజధాని పరిసర గ్రామాల్లో సిఆర్‌డిఏ అనుమతితో నిర్మించిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఒక్కసారిగా అయోమయంలో చిక్కుకున్నారు. వెంచర్లను సమీకరణ నుంచి మినహాయిస్తారా లేదా అన్న అంశం ప్రస్తుతం మలివిడతలో తొలి దశలో ఎంపిక చేసిన ఏడు గ్రామాల్లో ఉన్న వెంచర్ల వారి పరిస్థితి సందేహాస్పదంగా మారింది. అలాగే రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో 2015లో మొదటి విడత భూములు అప్పగించిన రైతులకు అందించిన ప్యాకేజీని రెండో విడతలోకూడా కొనసాగిస్తామని మంత్రి పి.నారాయణ ప్రకటించారు. అయితే 2015లో ఉన్న పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి వచ్చిన మార్పులను పరిగణలోకి తీసుకోకపోవడంపై ఏడు గ్రామాల్లో మెజార్టీ రైతులు అసంతృప్తిగా ఉన్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా ఇంత వరకు ఈ అంశంపై కదలిక లేదు. అప్పటి భూముల ధరలకు ప్రస్తుత భూముల ధరలకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయని రైతులు వాదిస్తున్నారు. 2015లో రాజధానిలోని 29 గ్రామాల్లో భూముల ధరలు అతి తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు రాజధాని పరిసర గ్రామాలు, మండలాల్లో భారీగా ధరలు పెరిగాయని రైతులు చెబుతున్నారు. అందువల్ల ప్యాకేజి పెంచాలని రైతులు కోరుతున్నారు. రైతుల డిమాండ్లపై ఇంత వరకు ఉన్నత స్థాయిలో చర్చ జరగలేదు. అంతేగాక మొదటి విడత సమీకరణలో భూములు ఇచ్చిన రైతులకు ఇంత వరకు రిటర్నబుల్‌ప్లాట్ల అప్పగింత పూర్తవ్వలేదని తమకు రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేసరికి ఎంత సమయం పడుతుందో నని రైతుల్లో అంతర్లీనంగా భయం నెలకొంది. మొదటి విడత సమీకరణలో భూములు ఇచ్చిన రైతులు మొత్తం 29,421 మంది ఉండగా వీరిలో 61,433 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు చేశారు. ఇంకా 2270 మంది రైతులకు 7,988 ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉంది. 61,433 మందికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయినా భౌతికంగా ఎవరి ప్లాటు ఎక్కడ ఉంది అనేది ఇంకా చాలామందికి స్పష్టత రాలేదు. అభివృద్ధి చేసిన ప్లాట్ల అప్పగించే ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. మూడేళ్లలో అభివృద్ధి చేసిన ప్లాట్ల అప్పగించాల్సి ఉండగా దాదాపు 10 ఏళ్లు అయినా ఇంత వరకు కొలిక్కిరాలేదు. మలి విడత ఎంపిక చేసిన గ్రామాల్లో తొలిదశలో 16,666 ఎకరాలు రైతుల నుంచి, మరో 3932 ఎకరాలు ప్రభుత్వ, ఎసైన్డ్ భూములు తీసుకోవడానికి ప్రభుత్వం సిఆర్‌డిఏకి అనుమతి ఇచ్చింది. ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, అమరావతి రైల్వే లైను, స్పోర్ట్సు సిటీ, ఇతర ప్రాజెక్టుల కోసం ఇప్పటికే ఎంపిక చేసిన 24 గ్రామాల్లో 34 వేల ఎకరాలను గుర్తించగా తొలి దశలోనే 20,590 ఎకరాలు తీసుకోవాలని తీసుకున్న నిర్ణయంతో రాజధాని పరిసర గ్రామాల్లో కలకలం చెలరేగింది. రాజధానికి అతి చేరువగా ఉన్న పెదపరిమి గ్రామంలో 2015లో తాము కూడా భూములు ఇస్తామని అక్కడి రైతులు ముందుకు రాగా ప్రభుత్వం అప్పట్లో అంగీకరించలేదు. ఇప్పుడు భారీగా ధరలు పెరిగిన తరువాత సమీకరణలో ఇస్తే తమకు నష్టం అనే భావనలో పెదపరిమి వాసులు ఉన్నారు. అయితే పెదపరిమిలోనే కొండవీటి వాగు, ఇతర వాగుల ద్వారా ముంపునకు గురయ్యే భూముల రైతులు మాత్రం సమీకరణలో ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. అలాగే అమరావతి మండలంలోని నాలుగు గ్రామాల రైతులు కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. భూములు ఇవ్వడానికి తాము సిద్ధమేనని తమకు అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపుపై స్పష్టమైన కార్యచరణ ప్రకటించాలని కొంత మంది కోరుతుండగా రాజధాని 29 గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న లేఅవుట్లలో తమకు అవకాశం ఇవ్వాలని మరికొంత మంది అభిప్రాయపడుతున్నారు.

వీక్షణం

(ఎ.వి.డి.శర్మ)

తెలగమాంబ చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ప్రజాశకి-గుంటూరు

నల్లపాడు తెలగమాంబ చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, జిఎంసి, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా చెరువుని పరిశీలించి, సోమవారానికి నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో జిఎంసి, ఇరిగేషన్ అధికారులతో అత్యవసర సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలగమాంబ చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అందులో భాగంగా ప్రస్తుతం చెరువులో ఉన్న నీటి పరిమాణం, వాటిని చుట్టుపక్కల వారికి, పొలాలకు ఇబ్బంది లేకుండా బెయిల్ అవుట్ చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు అనంతరం పూడికతీతలపై జిఎంసి, ఇరిగేషన్ అధికారులు సోమవారానికి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. నివేదిక మేరకు తదుపరి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిఎంసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిఎంసి సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ (ఇంచార్జి), ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, ఈఈ రమేష్ పాల్గొన్నారు.